## వరి కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం






ఆదివారం 24 మే 2026

పేజీలు : 10

### కాంగ్రెస్ పాలనలో..

# రైతులకు అరిగోస



- రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే అన్నదాతల పడిగాపులు
- రెండు, మూడు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి
- లేదంటే భారీఎత్తున నిరసనలు చేపడతాం..
- యువత మేలుకోవాలి.. రైతుల ఇబ్బందులపై వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టాలి..
- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి
- దండుపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం విజిట్
- రైతులకు మద్దతుగా హైవేపై ధర్నా, రాస్తారోకో

**మనోహరాబాద్**

కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండిన పంటలు అమ్ముకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారు - మిగతా3లో

### సమ్మర్ ఎఫెక్ట్‌తో చిల్డ్ బీరు వైపు

# మందుబాబుల చూపు

- సిద్దిపేట జిల్లాలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో 3,46,659 కేసుల బీర్ల విక్రయాలు
- ఏప్రిల్, మే నెలల్లో 5,14,274 కేసుల బీర్లు తాగేసిన మందుబాబులు
- ప్రభుత్వానికి భారీగా ఆదాయం

**చేర్యాల**

అసలే ఎండాకాలం... కొద్ది రోజులుగా ఎండలు మండి పోతున్నాయి. దీంతో మందు బాబులు దూప తీర్చుకోవడానికి బీర్లు తెగ తాగేస్తుండంతో డిమాండ్ పెరిగింది. సిద్దిపేట జిల్లాలో 93 మద్యం షాపులు, 15 బార్లు ఉన్నాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో - మిగతా3లో



### కోఆప్షన్ ఎంపిక

# మళ్లీ వాయిదా

- కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ
- జహీరాబాద్ మున్సిపల్ అధికారుల తీరుపై బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్ల ఆగ్రహం

**జహీరాబాద్, మే 23:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బల్దియాలో కోఆప్షన్ సభ్యుల ఎంపిక మళ్లీ వాయిదా పడింది. నాలుగు కోఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన 28 మంది దరఖాస్తు చేసుకున్నారు. - మిగతా3లో




# మహాదేవ్ పల్లి మాజీ సర్పంచ్. కొమ్ముల ల హన్మాండ్లు మృతి సంతానం ప్రకటించిన ప్రముఖులు





కల్హే ర్. 23.మే. ప్రజా. జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం మహాదేవ్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ముల హన్మాండ్లు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొమ్ముల హన్మాండు రెండు గ్రామాలకు సొంతంగా సర్పంచ్ గా నిర్వహించి ప్రజలకు మనలను కనుగొన్నారు ఏరోజైనా ఎవరికి ఏ సందర్భముగా ఎట్టి కష్టమైనా నేనున్నాను




ముందంటూ వారికి భరోసా ఇచ్చిన గొప్ప సామాజిక కార్యకర్త శనివారం మహాదేవ్పల్లి గ్రామంలో నిర్వహించిన ఆయన అంత్య క్రియలకు ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మాండ్లు భౌతికకాయానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. మాజీ సర్పంచ్ కిష్టా గౌడ్. అల్లూరి గోపాల్ కుమ్మరి నారాయణ ప్రముఖ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు సీనియర్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన భూమి ప్రజాసేవకే... ఆత్మకూర్ మాజీ సర్పంచ్ కుటుంబం అరుదైన ఉదారత



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:కోట్ల విలువైన ఆస్తి... రూపాయి ఆశించ కుండా సమాజం కోసం ఇచ్చే యాలంటే ఎంతటి ఉదార స్వభా వం ఉండాలి తరాలు మారినా, తాము నమ్మిన సేవ నిరంతరం కొనసాగాలని ఆశిం చే గొప్ప మనసు అది. అలాంటి ఒక అరుదైన, ఆదర్శ వంతమైన సంఘటన మన సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. సంగారెడ్డి జిల్లా సదా శివాపేట మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబం సమాజ సేవలో తమదైన ముద్ర వేసుకుంది. దాదాపు 65 సంవత్సరాల క్రితమే... గ్రామం లో పేద ప్రజల వైద్య అవసరాల కోసం వీరి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి భూమిని దానం చేశారు.తాతల కాలం నాటి ఆ నమ్మకాన్ని, ఆశయాన్ని నేటి తరం కూడా అంతే బాధ్యతగా ముందుకు తీసుకె ళ్లింది. ఆ నాడు ఆసుపత్రి కొరకు కేటాయించిన, నేడు కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూమికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ పత్రాలను మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి గారు అధికారికంగా ప్రభుత్వానికి అందజేశారు.నేటి రోజుల్లో గజం భూమి కోసం సొంత మనుషులే కొట్టుకుచస్తున్న తరుణంలో... ప్రజా సంక్షేమం కోసం, పేదల ఆరోగ్యం కోసం కోట్ల విలువైన భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి గిఫ్ట్ డీడ్ చేసి ఇచ్చిన పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబానికి ఆత్మకూర్ గ్రామ ప్రజలతో పాటు, జిల్లా ప్రజలు కూడా సెల్యూట్ చేస్తున్నారు. ఇదండీ నిజమైన నిస్వార్థ సేవ అంటే! గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం పంతులు ఇందూరి రమేష్, కల్పగురి ప్రభు, కొండాపురం రమేష్, గండే వీరన్న,ఇందూరి సదాశి వుడు,పల్లె జగదీశ్వర్,గుండ్ల శివకుమార్, కోరామని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చిని ప్రారంభించిన యువ నాయకుడు పి చంద్రశేఖర్ రెడ్డి

'ప్రతి ఒక్కరు దైవచింతనను కలిగి ఉండాలి'

కల్హే ర్. 23.మే. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కలిగిరి మండల కేంద్రంలోని రాపర్తి గ్రామంలో దళిత క్రైస్తవ సోదరుల కొరకు నూతన చర్చిని ప్రారంభించిన పి చంద్రశేఖర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు దైవచింతనను కలిగి ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం కల్హేర్ మండలం రాపర్తిలో పెద్దల ఆహ్వానం మేరకు నూతన చర్చ్ ప్రారంభించారు. అనంతరం దళిత క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర రవి, సర్పంచ్ జైపాల్, స్థానిక నాయకులు శ్రీకాంత్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## బస్సులు ఆపాలంటూ వినతి



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 23: నారాయణఖేడ్ పట్టణ శివారులో గల వెంకటాపూర్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సులను ఆపాలంటూ శ్రీనివాస్,పుండరీకం, సునీల్ లు ఎస్టీఐ నందులాల్ కు శనివారం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాద్వార్, లింగాపూర్, హన్మంతారావుపేట్, వెంకటాపూర్, వెంకటాపూర్ తాండా మరియు కిషన్ నాయక్ తాండాలా ప్రజలు నిజాంపేట్, హైదరాబాద్, నిజామాబాద్, బోధన్, సంగారెడ్డి లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వెంకటాపూర్ చౌరస్తా నుండే వెళ్ళాలి. ప్రజలు తమ గ్రామాల నుండి చౌరస్తాకు వచ్చి బస్సులు ఎక్కాలి, దిగాలి అంటే రెండు కిలోమీటర్ల దూరంలో గల ఖేడ్ కు వెళ్ళాలి, చాలామంది బస్సు డ్రైవర్లు వెంకటాపూర్ చౌరస్తా వద్ద బస్సులు నిలపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి వెంకటాపూర్ చౌరస్తా వద్ద బస్సులు నిలపాలంటూ వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్టీఐ ప్రతీ డ్రైవర్ కు సమాచారం ఇచ్చి బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏబీవీ పురం భూదాన్ బాధితులను కలిసిన ఎంపి ఈటల

హైదరాబాద్ : కూకట్పల్లి ఏబీవీ పురం భూదాన్ బాధితులను ఎంపి ఈటటల రాజేందర్ కలిసి బీజేపీ పార్టీ తరుపున భరోసా కల్పించారు. ఎంపి మాట్లాడుతూ హైదరాబాద్ ఒక మినీ ఇండియా అని, వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన పేద ప్రజలు ఇక్కడ జీవిస్తున్నారు. ఇండ్లలో పని చేసే మహిళలు, కూలీలు, చిన్న ఉద్యోగాలు చేసుకునే వారికి సొంత ఇల్లు కట్టుకునే స్థోమత లేదు. అలాంటి పేద ప్రజలు ప్రభుత్వ, భూదాన్, దేవాలయ భూములపై చిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నారని అన్నారు. వీరంతా 300-400 గజాలలో కాదు, కేవలం 60-70 గజాల స్థలంలో సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారు.

# వరి కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం





**-అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**అందోలు, మే 23, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతులు లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని రోడ్లపై నిల్వ ఉంచి ఎండలో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అర్జునయ్య, ఎంపీటీసీ సదానందంతో కలిసి వటపల్లి, ఆందోల్ మండలాల్లోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాల వద్ద వరి కుప్పలుగా పేరుకుపోయినా మిల్లులకు తరలింపులో అధికార యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. జిల్లాలో సుమారు 22 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 60 శాతం కూడా పూర్తికాలేదన్నారు. ప్రతి కేంద్రంలో గన్నీ బ్యాగులు, కూలీలు, రవాణా సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ వాటి పరిష్కారంలో జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొనుగోళ్లకు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేవని, ప్రస్తుతం రైతుల ధాన్యం అమ్మడం కోసం రోడ్లపై ధర్నాలకు దిగితే తప్ప ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. జిల్లాకు అవసరమైన 55 లక్షల గన్నీ బ్యాగులకు బదులుగా కేవలం 30 లక్షల బ్యాగులు మాత్రమే సరఫరా చేశారని, ఇంకా భారీ కొరత కొనసాగుతోందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరో వారం, పది రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, ధాన్యం తడిసి మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కనీసం ధాన్యం రక్షణ కోసం టార్పాలిన్ షీట్లు అయినా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా మంత్రి వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. యాసంగి పంటనే సకాలంలో కొనలేని ప్రభుత్వం, వానాకాలంలో వచ్చే పంటను ఎలా కొనుగోలు చేస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి, రైతుల ధాన్యం త్వరగా కొనుగోలు చేసే వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకువచ్చేలా నిరసనలు చేపట్టాలని క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు.

## అనాథలు, వృద్ధులకు సంక్షేమం అందాలి



**నర్సాపూర్ మే 23 (ప్రజాజ్యోతి) సమాజంలో** ఆదరణ కరువైన అనాథలు, వికలాంగులు, వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శివంపేట్ మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఆశ్రమాల నుంచి వచ్చిన వినతులపై లీగల్ సర్వీస్ ద్వారా పీ.ఎల్.సి. నమోదు చేసి అధికారులకు సమాచారం అందించామన్నారు. వీరికి ఆధార్ కార్డులు, పింఛన్లు అందేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. సమావేశంలో శివంపేట్ ఎంపీడీఓ ఎం.వి. లక్ష్మమ్మ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.సాయి సౌమ్య, డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్ పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షునికి ఘన సన్మానం



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 23 :** మెదక్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం అయినా మందుగుల గంగాధర్ ను శాలవాలతో మెదక్ నియోజకవర్గం ఏమ్మెల్యే కార్యాలయంలో శనివారం సన్మానించారు.రాష్ట్రలి లిఅధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర నాయకులు హన్మంతరావు, మెదక్ ఏమ్మెల్యే రోహిత్ , మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మాసనగారి నాగరాజు,మెదక్ టౌన్ మాజీ ఏస్సీ సెల్ అధ్యక్షులు గద్దం ప్రభాకర్ ,మంగళి సంగమేష్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బర్దిపూర్ ఉప సర్పంచ్ ఇస్తారీ శంకరయ్య,నిలకంటి సుదర్శనం టేక్మాల్ మండలం కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,కోర్పుల రత్నయ్య ,మెదక్ మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి**



**జహీరాబాద్ మే 23(ప్రజాజ్యోతిన్యూస్)** తెలంగాణ రాష్ట్ర రోడ్లు/ భవనాల శాఖ మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో, ముఖ్యంగా రహదారులు భవనాల రంగాన్ని అద్భుతమైన ప్రగతి పథంలో నడిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవకే అంకితమైన వారి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో గర్వకారణ మని పేర్కొన్నారు. ప్రజానేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భగవంతుడు ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవలో నిరంతరం ముందడుగు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## జనప్రియ హోటల్ ఉద్యోగి అనుమా నాస్పద మృతి



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి పట్టణంలోని బస్‌స్టాండ్ సమీ పంలో ఉన్న జనప్రి య ఉడిపి హోటల ్లో పనిచే స్తున్న శ్రీకాంత్ (22) నుమా నాస్పద పరిస్థితు ల్లో మృతి చెం దాడు. మృతు డు కంగ్టి మండ లం చింతా మణి తండా కు చెందిన వాడిగా గుర్తిం చారు. హోటల్ గదిలో మృతదేహం లభ్య మవడం తో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు హోటల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఘటన స్థలంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైద్య సేవలో నిర్లక్ష్యం వహించవద్దు

న్యాయమూర్తి హేమలత



**నర్సాపూర్ మే 23 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.హేమలత స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చట్టరీత్యా కఠిన శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులు, మందుల లభ్యత, పరిశుభ్రతను నిశితంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో జడ్జి నేరుగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. విధుల్లో కచ్చితమైన సమయపాలన పాటిస్తూ అత్యవసర సేవలను నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో వచ్చే ప్రతి రోగికి సమానంగా, మెరుగైన చికిత్స అందేలా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. జడ్జ్ వెంట వైద్యులు తదితరులు ఉన్నారు.

## కోఆప్షన్ ఎంపిక మళ్లీ వాయిదా

-మొదటిపేజీ తరువాయి

జహీరాబాద్ మున్సిపాలిటీలో 37 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 15 మంది బీఆర్ఎస్, 14 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. బీజేపీకి చెందిన 3, మజ్లిస్ పార్టీ, స్వతంత్రులు ఇద్దరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి చెం దిన కౌన్సిలర్లు, ఒక ఎక్స్అఫీషియో(ఎమ్మెల్యే) కలిపి 19 మంది ఉన్నారు. కాంగ్రెస్, మజ్లిస్, స్వతంత్ర కౌన్సిలర్లు, ఒక ఎక్స్అఫీషియో (ఎంపీ) కలిపి 20 మంది ఉన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు అవకాశం దక్కనివారు, రిజర్వేషన్లు కలిసి రాక అవకాశంరాని నాయకులు ప్రస్తుతం కోఆప్షన్ సభ్యుల పదవులకు పోటీపడుతున్నారు. ఆయా పార్టీలకు చెందిన 28 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 24న కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేని కారణంగా వాయిదా వేశారు. కోఆప్షన్ పదవుల కోసం కాంగ్రెస్‌లో తీవ్రమైన పోటీ ఉండడంతోనే జాప్యం జరుగుతున్నది. పదవులు కట్టబెట్టడం కాంగ్రెస్ నేతలకు తలనొప్పిగా మారింది. కౌన్సిలర్లతో సమానంగా కోఆప్షన్ సభ్యులకు అధికారాలు ఉండడంతో అధికార పార్టీలో ఆశావహుల నుంచి పోటీ తీవ్రంగా ఉంది. ఈనెల 21న హైదరాబాద్‌లో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ సమక్షంలో జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ నేతలు సమావేశమై కోఆప్షన్ సభ్యుల ఎంపికపై పార్టీ నేతల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో శుక్రవారం జరగాల్సిన కోఆప్షన్ సభ్యుల ఎంపిక శనివారానికి వాయిదా వేశారు. నిబంధనల ప్రకారం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించడానికి, తప్పనిసరిగా మూడు రోజుల ముందు నోటిఫికేషన్ అందించడం సాధ్యపడలేని కారణంగా వాయి దా వేస్తున్నట్టు మున్సిపల్ అధికారులు తెలిపా రు. త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు.

# రైతు అకాల మరణం వార్తలో నిజం లేదు

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 23 :** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూర్ గ్రామంలో వెంకటాపురం శంకరయ్య అనే రైతు అకాల మరణం అనే వార్తను పలు పత్రికలు ప్రచురించిన దృశ్య ఆ వార్తలో కొన్ని పత్రికలు నిజాన్ని వక్రీకరించి రాసినట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు అకాల మరణం పట్ల కుల్చారం మండల తహసీల్దార్ (ఎం ఆర్వో ) నివేదిక ప్రకారం, సంబంధిత రైతు గుండెపోటుతోనే మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు కూడా ఇదే విషయాన్ని తెలియ జేసినట్లు నివేదికలో పేర్కొనబడినది. సంబంధిత రైతు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం నిర్ణయించిన సీరియల్ విధానం ప్రకారమే కొనసాగుతున్నది.అయితే కొన్ని దినపత్రికలలో ధాన్యం కొనుగోలు సమస్యల కారణంగానే రైతు మృతి చెందినట్లు ప్రచురించబడిన వార్త అవాస్తవమని తెలియ జేయడమైనది. దీనిని ధాన్యం కొనుగోళ్ల సమస్యలతో ముడిపెట్టి ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని స్పష్టం చేయడమైనది.మెదక్ జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడగా, 30,210 మంది రైతుల ఖాతాల్లో రూ.336.65 కోట్లను నేరుగా జమ చేయడం పూర్తయింది. నిరంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షలు నిర్వహిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కొనుగోలు కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నరు . రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కావున రైతులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.

## కాంగ్రెస్ పాలనలో.. రైతులకు అరిగోస

-మొదటిపేజీ తరువాయి

పడుతున్న బాధలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

ఆ తర్వాత రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి 44వ జాతీ య రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించేందుకు వంటేరు ప్రతాప్‌రెడ్డి సహా బీఆర్ఎస్ శ్రేణులు వెళ్తుండగా, అప్పటికే భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. నాయకులను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయినప్పటికీ పట్టు విడవకుండా జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం విలేకరుల సమావేశంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సజావుగా ధాన్యం కొన్నట్లు గుర్తుచేశారు. కొనుగోలు కేం ద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ధాన్యం డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో రెండు మూడు రోజుల్లో వేసినట్లు తెలిపారు. రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు వంటి పథకాలతో కేసీఆర్ రైతులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక పరిస్థితి పూర్తి భిన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎక్కడికక్కడే నిలిచిపోయిందన్నారు. కొన్న ధాన్యం డబ్బులు వారాలు గడుస్తున్నా రైతులకు అంద దం లేదన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో వెంటనే ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని అధికారులను ఫోన్ ద్వారా వంటేరు ప్రతాప్‌రెడ్డి కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, సర్పంచ్ సాయికుమార్, మాజీ సర్పంచ్ అర్జున్, మాజీ ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, నాయకులు ఉదయ్ రంజన్‌గౌడ్, మహిపాల్, ప్రతాప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సమ్మర్ ఎఫెక్ట్‌తో చిల్డ్ బీరు వైపు మందుబాబుల చూపు

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో 3,46,659 కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. ఏప్రిల్ 1 నుంచి మే 21వ తేదీ వరకు 5,14,274 కేసుల బీర్ల విక్రయాలు జరిగినట్లు సిద్దిపేట మద్యం డిపో రికార్డులు చెబుతున్నాయి. జిల్లా మద్యం డిపో నుంచి సిరిసిల్లకు సైతం మద్యం సరఫరా అవుతున్నది. ఏప్రిల్‌లో బీర్ల విక్రయాలు బాగా జరిగాయి. 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో వైన్ షాపుల పక్కనే ఉన్న పర్మిట్ రూమ్‌లు, బార్ల వద్ద రద్దీ నెలకొంటున్నది. యువత, కార్మికులు, ఉద్యోగులు ఎండల పేరిట చల్లని బీర్లు తెగ తాగేస్తున్నారు. దీంతో బీర్ల తయారీ కంపెనీలతో పాటు బార్లు, వైన్ షాపుల యజమానులకు కలిసివస్తున్నది. వైన్ షాప్‌లో చల్లని బీరు లేదంటే మరో షాపునకు వెళ్తున్నారు. దీంతో వైన్స్‌ల నిర్వాహకులు ఎక్కువ ఫ్రిజ్‌లు ఏర్పాటు చేసి బీర్లను కూల్ చేసి విక్రయిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో గతేడాది మేతో పోలిస్తే ఈసారి అమ్మకాలు 18.40శాతం అధికంగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. మరో వారం ముగిస్తే మే నెల పూర్తవుతుంది. రోహిణీ కార్తె ఈనెల 25 నుంచి ప్రారంభం కానుండడంతో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో మరిన్ని బీర్లు అమ్ముడు అవుతాయని వైన్స్‌ల నిర్వాహకులు చెబుతున్నారు. ఇదే జరిగితే ఇప్పటి వరకు నమోదైన అత్యధిక బీరు విక్రయాల రికార్డు బ్రేక్ కావచ్చు.విస్కీ, బ్రాందీ తాగే వారు సైతం ఎండల దెబ్బకు బీరు తాగేందుకు మొగ్గు చూపుతున్నారు.ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన బీరు తాగే సంస్కృతి ,ఇప్పుడు పల్లెలకు విస్తరించింది.మండే ఎండలతో రైతులు, కూలీలు సైతం పని ముగిసిన వెంటనే బీరు తాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. చల్లదనం అంటూ మొదలైన అలవాటు రోజురోజుకు వ్యసనంగా మారుతుందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బీర్లలో సైతం కొన్ని బ్రాండ్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.వీకెండ్‌లో పరిస్థితి మరింత భిన్నంగా ఉంటోంది.